క్లుప్తంగా

3 నుంచి సత్య సాయిబాబా రథయాత్ర



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లాలో జూన్ 3, 4తేదీల్లో సత్యసాయి వైభవ యాత్ర పేరిట రథయాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కె ఎస్ శ్రీనివాస్, చైర్మన్ డి ప్రభాకర్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రథయాత్రకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని 25 గ్రామాలలో రథయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయి భక్తులందరు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావలన్నారు.

జీపీ భవనానికి భూమిపూజ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని శ్రీరాంనగర్ తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి మంగళవారం రైతుబంధు సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, సర్పంచ్ పరశురాం భూమిపూజ చేశారు. ప్రజాప్రతినిధులు కన్నీరాం, నరేష్ నాయక్, సంగ్యానాయక్, ముత్యంరెడ్డి, సిద్ధార్థ, అజీమ్, ఉమాపతి, మోహన్‌రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

ఓటర్ల సమస్యలపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని న్యూ అంబేడ్కర్ భవనంలో మంగళవారం ఓటర్ల సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ కమిషనర్ అలీం, ఆర్ఐ నరేందర్ మాట్లాడుతూ.. ఓటర్ల సమస్యలపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆయా డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలపై ప్రత్యేకంగా పరిష్కారాలు చూపారు. కొత్త ఓటర్ నమోదుపై అవగాహన కల్పించారు. ఫామ్ 6, ఫామ్7 అభ్యంతరాలపై వివరించారు. తహసీల్దార్లు సుదర్శన్, ప్రసాద్ ఇతర అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ -డొంకేశ్వర్ బస్సు ప్రారంభం



డొంకేశ్వర్(ఆర్మూర్): కొత్తగా ఏర్పడిన డొంకేశ్వర్ మండలానికి ఆర్మూర్ డిపో నుంచి ఆర్టీసీ బస్సు సేవలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ప్రజాప్రతినిధులు, ప్రజల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ అధికారులు బస్సును ఏర్పాటు చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్మూర్ నుంచి వన్నెల్(కె) మారంపల్లి, నూత్‌పల్లి గ్రామాల మీదుగా రెండు ట్రిప్పులు బస్సు నడవనుంది. తొలిసారిగా బస్సు డొంకేశ్వర్‌కు రావడంతో సర్పంచ్ చాయచందు, గ్రామస్తులు స్వాగతం పలికారు.

వరి పంట ముందస్తుగా సాగు చేయాలి



కమ్మర్‌పల్లి: ఈ సీజన్‌లో రైతులు వరి పంటను ముందస్తుగా సాగు చేయాలని భీమ్‌గల్ ఏడీఏ మల్లయ్య సూచించారు. మండలంలోని ఉప్లూర్ రైతు వేదిక భవనంలో మంగళవారం ఆయన పంటలసాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వరి ముందస్తు సాగులో భాగంగా ఈ రోహిణి కార్తేలోనే వరినార్లు పోసుకోవాలని సూచించారు. భూసారం పెరగడానికి పచ్చిరొట్ట సాగు చేసుకోవాలన్నారు. దీనివల్ల 25శాతం రసాయనిక ఎరువులు తగ్గించుకోవచ్చన్నారు. సోయాబీన్ పంటలో విత్తన మొలక శాతాన్ని పెంచే విధానం, మెళకువలను తెలియజేశారు. పీఏసీఎస్ చైర్మన్ రేగుంట దేవేందర్, ఏఈఓ రమేష్, రైతులు పాల్గొన్నారు.

నాసిరకంగా డ్రెయినేజీ పనులు

- వినాయక్‌నగర్ అమరవీరుల పార్కులో అభివృద్ధి పనులు
- డ్రెయినేజీ, ఫ్లోరింగ్‌లో నాణ్యతాలోపం



తెలంగాణ అమరవీరుల పార్కు వద్ద నిర్మాణంలో ఉన్న డ్రెయినేజీ పనులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని వినాయక్‌నగర్ తెలంగాణ అమరవీరుల పార్కు వద్ద జరుగుతున్న డ్రెయినేజీ పనుల్లో నాణ్యత లోపిస్తోంది. పార్కులో గత కొద్ది సంవత్సరాలుగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు వారంరోజుల క్రితం అధికారులు పనులు మొదలుపెట్టారు. వర్షం పడితే పార్కులోపల నీళ్లు నిలిచి ఉండటంతో వాకర్స్‌లు ఇబ్బంది పడుతున్నారు. పార్కు బయట డ్రైనేజీలోని నీళ్లు రివర్సు పార్కులోకి వస్తుండటంతో పరిసరాలు పాడవుతున్నాయి. అలాగే పార్కు బయట వర్షానికి బురద ఉండటంతో సందర్శకులు, పిల్లలు లోపలకు రావాలంటే ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలను తొలగించేందుకు గతంలో మున్సిపల్ అధికారులు రూ. 7లక్షలకు టెండర్లు పిలువగా ఇటీవలే పనులు మొదలయ్యాయి.

జూన్ 2న తెలంగాణ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించేందుకు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు రానున్నారు. దీంతో జూన్ 2 కల్లా పనులు పూర్తి చేసేందుకు శరవేగంగా పనులు జరుగుతుండటంతో పనుల్లో నాణ్యత లోపిస్తోంది. డ్రెయినేజీ నీళ్లు పార్కులోకి రాకుండా ఉండేలా నిర్మాణ పనులు, పార్కుబయట రెండుగేట్ల వద్ద ఫ్లోరింగ్ పనులలో ప్రధాన గేట్ వద్ద పనులు పూర్తి చేశారు. పనులు సక్రమంగా జరుగకపోవటంతో చేసిన పనులు ఎప్పటివరకు నిలిచి ఉంటాయోనని పలువురు ప్రశ్నిస్తున్నారు. నెలరోజుల క్రితం పనులు మొదలుపెట్టి ఉంటే పనులు సక్రమంగా జరిగేవని పేర్కొంటున్నారు.

చర్యలు తీసుకుంటాం..

తెలంగాణ అమర వీరుల పార్కు వద్ద జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటాం. ఈ పనులను తాము ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. ఫ్లోరింగ్, డ్రెయినేజీ నిర్మాణం పనులు ఇంకా జరుగవలసి ఉన్నాయి. ఈ పనుల్లో నాణ్యత లోపించకుండా పక్కాగా చేయిస్తున్నాం. అలాగే పార్కు లోపల వాకింగ్ ట్రాక్ పనులు వారంరోజుల తర్వాత మొదలుపెడుతాం. –ఇనాయత్ కరీం, మున్సిపల్ ఏఈ, నిజామాబాద్

బీజేపీ, బీఆర్‌ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఖలీల్‌వాడి: బీజేపీ, బీఆర్‌ఎస్‌ల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని బోధన్, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్‌చార్జి శశికళ యాదవరెడ్డి అన్నారు. నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్‌లో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ప్రజల సమక్షంలో గొడవ పడుతాయని, లోపల ఒకరికొకరు పని చేసుకుంటారని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించి తెలంగాణను సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని స్పష్టం చేశారు. డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బీన్ హందాన్, గంగాధర్, గోపి, వీక్కీ యాదవ్, కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: జిల్లాలో అర్హులైన వారందరికీ ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును తన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా న్యాలం రాజు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్తున్నారని, కానీ క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి పింఛన్లు రావడం లేదని పేర్కొన్నారు. జిల్లాలో 48వేల మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లు మంజూరైనా.. కొంతమందికే అందుతున్నాయని, ఇంకా 20వేలపైగా అర్హులకు రావడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని, లేకుంటే అర్హులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు దొంతుల రవి, శీల శ్రీనివాస్, నాగరాజు, ఇప్పకాయల కిషోర్, పిల్లి శ్రీకాంత్, యెండల సురేష్, ఆమంద్ విజయ్, శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవం విజయవంతానికి సహకరించాలి



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 3న నిర్వహించే రైతు దినోత్సవానికి రైతులు, మహిళా రైతులు హాజరై విజయవంతమయ్యేలా సహకరించాలని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను వ్యవసాయశాఖ ఏడీఏ ప్రదీప్‌కుమార్ విజ్ఞప్తిచేశారు. ఈమేరకు మంగళవారం ఆర్టీసీ చైర్మన్‌ను తన నివాసంలో ఏడీఏతో పాటు నియోజకవర్గ ఏఓలు మర్యాదపూర్వకంగా కలిశారు. బాజిరెడ్డి మాట్లాడుతూ.. రైతు వేదికల వారీగా రైతు దినోత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, రైతుబంధు కో-ఆర్డినేటర్లు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు వ్యవసాయాధికారులు, ఏఈఓలకు సహకరించాలని, అందరూ సమిష్టిగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అధికారులు రవీందర్, రాంబాబు, హీరాజాదవ్, ప్రవీణ్‌కుమార్, దేవిక పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి సూర్యం

ఖలీల్‌వాడి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి, వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లీలో మంగళవారం జీపీ కార్మికుల రాష్ట్ర జేఏసీ ఉద్యమ కార్యాచరణ నేపథ్యంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. సూర్యం మాట్లాడుతూ.. ఉత్తమ పారిశుధ్య కార్మికులను సన్మానించాలని సీఎం కేసీఆర్ ప్రకటించడం విడ్డూరమన్నారు. ప్రభుత్వానికి వారి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా పీఆర్సీ నివేదిక ప్రకారం బేసిక్ వేతనం రూ.19వేలు చెల్లించి, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ముత్తెన్న, సుధాకర్, నరేందర్, రాజేశ్వర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు, రుణాలు ఇవ్వాలి



ఖలీల్‌వాడి: అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు, రుణాలు ఇవ్వాలని భూపోరాట సమితి నగర కమిటీ సభ్యులు ధ్యానంగుల కృష్ణ అన్నారు. నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూ పోరాటం మంగళవారం 6వ రోజు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలోని నిరుపేదలందరూ భూ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భూ పోరాటానికి మద్దతుగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్, నగర కార్యవర్గ సభ్యులు రాములు, సుజాత, మహేష్ నర్సన్న, అనసుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద శంకరయ్యకు ఘన నివాళి



నిజామాబాద్‌నాగారం : తెలంగాణ తొలితరం పోరాట యోధుడు పెద్ద శంకరయ్యకు దళిత సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని వినాయక్‌నగర్ మహనీయుల పార్క్‌లో మంగళవారం శంకరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి అంబేద్కర్ దళిత బహుజన సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షులు పాలమూరి జ్యోతిరాజు, దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో సీట్లు ఖాళీగా ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ధనవేణి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే టీజీయూజీసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థినులు సంబంధిత వివరాలతో కళాశాలకు రావాలని సూచించారు. జూన్ 1న న బీఏ, హెచ్‌హీపీ, బీ ఎస్సీ ఫిజికల్ సైన్స్, 2న బీసీలైఫ్‌సైన్స్, బీజెడ్సీ, 3న బీకాం కంప్యూటర్, బీకాం జనరల్ విద్యార్థులు రావాలని పేర్కొన్నారు. విద్యార్థులు పదోతరగతి మెమో, ఇంటర్ హాల్‌టికెట్, మెమో, టీజీయూజీసెట్ హాల్‌టికెట్, ర్యాంక్‌కార్డు, కులం, ఆదాయం, బోనఫైడ్, ఆధార్‌కార్డు, 5 ఫోటోలతో హాజరుకావాలన్నారు.

పేకాడుతున్న నలుగురి అరెస్టు

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని తొండాకూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై మంగళవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. అలాగే వారి వద్ద నుంచి రూ.56,200 నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ వెల్లడించారు.

రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్‌దే అధికారం



జక్రాన్‌పల్లి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- అర్గుల్‌లో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

జక్రాన్‌పల్లి: రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్‌దే అధికారమని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని అర్గుల్‌లో గోర్త యమునా ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కుర్చీ కోసం కాంగ్రెస్, బీజేపీలు కొట్లాడతాయని అన్నారు. కానీ కేసీఆర్ ప్రజల కోసం ఆలోచిస్తాడని అన్నారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లలోకి అడుగిడుతున్న సందర్భంగా జూన్ 2నుంచి 21రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు జరుపుకోబోతున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో పార్టీ పటిష్ఠం కావడానికి పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. అనంతరం ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యుడు బాజిరెడ్డి జగన్, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ కుంచాల విమల రాజు, జెడ్పీటీసీ తనుజా పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు





నగరంలో జగన్‌కు కేక్ తినిపిస్తున్న అభిమానులు.. డిచ్‌పల్లిలోని కాశీవిశ్వనాథ ఆలయంలో పూజలు

సిరికొండ/నిజామాబాద్ సిటీ/మోపాల్ (నిజామాబాద్‌రూరల్)/డిచ్‌పల్లి: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరశివారులోని తన నివాసంలో అభిమానులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో జగన్ భారీ కేక్ కట్ చేశారు. మొదట ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు కేక్ తినిపించి, ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. భారీ గజమాలలు, కేక్‌లు, పుష్పగుచ్చాలు, శాలువాలతో నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా జగన్ సతీసమేతంగా బోర్గాం(పి)లోని సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలుచేశారు. అలాగే డిచ్‌పల్లిలోని కాశీ విశ్వనాథ ఆలయంలో స్ఫటిక లింగేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిరికొండలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. జిల్లా కేంద్రానికి వెళ్లి జగన్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మల్లారం లింగేశ్వర గుట్ట శివాలయంలో రూరల్ మండలం ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలో భక్తులకు పండ్లను పంపిణీ చేశారు.

సమ్మె విరమించిన వీవోఏలు



సిరికొండ: సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టిన ఐకేపీ వీవోఏలు మంగళవారం సమ్మె విరమించారు. రాష్ట్ర మంత్రులతో జరిపిన చర్చల్లో, సమస్యలను పరిష్కరిస్తామని వారు ఇచ్చిన హామీ మేరకు సమ్మెను విరమిస్తున్నట్లు వీవోఏలు ప్రకటించారు. ఈసందర్భంగా మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం సత్యానంద్‌కు వీవోఏలు విధులో చేరుతున్నట్లు పత్రాన్ని అందజేశారు. అధ్యక్షుడు మూన్‌సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి, భాగ్యలక్ష్మి, ,కవిత, లలిత, సునీత, స్వరూప, వినోద్, వర్ణ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో అండర్-25 విభాగంలో క్రికెట్ జట్టుకు ఎంపికలు బుధవారం నిర్వహించనున్నట్లు నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రసేన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో నేడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు జరుగుతాయన్నారు. ఎంపికైన జట్టును జూన్ 6నుంచి హైదరాబాద్ క్రీడలు జరిగే లీక్స్ పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,100	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	57,300	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	క్యాప్సికం	50	70
బెండకాయ	30	50	గాజరుగడ్డ	35	50
బీరకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
దొండకాయ	12	24	దోసకాయ	15	30
బీన్నీసుకాయ	100	130	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	30	50	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	40	60	చిక్కుడుకాయ	50	70
పుదీనా	40	60			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: మేమ్ ఫేమస్ 10.30, 01.25; 2018(తెలుగు) - 4.20, 10.20; బిచ్చగాడు-2 - 07.25
- స్క్రీన్-2: 2018(తెలుగు) -01.30,07.30; ది కేరళ స్టోరీ (తెలుగు) 04.30; మేమ్ ఫేమస్ 10.30
- స్క్రీన్-3: 2018(తెలుగు) 10.30; ది కేరళ స్టోరీ(తెలుగు)-01.35; మేమ్ ఫేమస్ 04.30, 07.20; ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: ఫాస్ట్ ఎక్స్ (ఇంగ్లీష్- 3డీ) 10.30, 7.10; 2018 (తెలుగు) 01.00,10.05; ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 04.10
- స్క్రీన్-2: ది లిటిల్ మెర్మైడ్ (ఇంగ్లీష్-3డీ) - 10.25, 07.35; ది కేరళ స్టోరీ (తెలుగు) 01.20; బిచ్చగాడు2 - 4.20; ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 10.30
- స్క్రీన్-3: జేత్ర 11.05; మళ్లీ పెళ్లి 01.40,07.40; మేమ్ ఫేమస్ 04.30,10.30
- స్క్రీన్-4: ది కేరళ స్టోరీ (తెలుగు) 10.35, మెంటో(తెలుగు) 01.35,10.00; గ్రే ది స్పై హూ(తెలుగు) 04.10; 2018(తెలుగు) 06.50; మెన్‌టూ(తెలుగు) 10.00

దేవి	బిచ్చగాడు2
నటరాజ్	మళ్లీ పెళ్లి
లలితామహల్	మేమ్ ఫేమస్
విజయ్	2018(తెలుగు)

సంక్షిప్తం



మండలి డిప్యూటీ చైర్మన్‌కు సన్మానం



నిజామాబాద్‌నాగారం: మాక్లూర్ మండలంలో జరిగే బీఆర్‌ఎస్ కుటుంబ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసిన మండలి డిప్యూటీ చైర్మన్, జిల్లా ఇన్‌చార్జి బండ ప్రకాష్‌ను మంగళవారం నగరంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు సన్మానించారు. అలాగే బండ ప్రకాష్ను, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెతుకు శివకుమార్ సన్మానించారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, బీఆర్‌ఎస్ యువ నాయకులు సందీప్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని ముదక్‌పల్లికి చెందిన నర్సు గౌతమి ఇటీవల ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో బాధిత కుటుంబాన్ని మంగళవారం సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి వెంకన్న పరామర్శించారు. ఆమె మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నిశిత కళాశాల గెట్‌టూగెదర్



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బస్వాగార్డెన్‌లో మంగళవారం నిశిత డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం గెట్‌టూగెదర్ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. వివిధ పాటలకు నృత్యాలు చేశారు. కళాశాల డైరెక్టర్ రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.